# సరస్వతి నిలయాలైన విశ్వవిద్యాలయాలను రాజకీయ పార్టీ వేదికలుగా మార్చడం సిగ్గుచేటు

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ లాంటి ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ ప్రాంగణాల్లో రాజకీయ పార్టీలు,కుల మత సభలకు తావులేదు. విశ్వవిద్యాలయాలు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోని ప్రభుత్వాలకు, యూనివర్సిటీలను నిర్వీర్యపరుస్తూ నీరుగారుస్తున్నా పట్టించుకోని నాయకులకు,రాజకీయ పార్టీ సభలకు అనుమతులిస్తున్న యూనివర్సిటీ అధికారులు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరముంది.యూనివర్సిటీలో హాస్టల్ ,మెస్ నాణ్యత ,అసిస్టెంట్ ప్రొఫెసర్,టీచింగ్ నాన్ - టీచింగ్, స్కాలర్షిప్ బకాయిలు ఇలా ఎన్నో సమస్యలున్నాయి వీలైతే వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసికెళ్ళి వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.నిన్న జరిగినటువంటి నిరుద్యోగ కృతజ్ఞత సభ రాజకీయ నిరుద్యోగులు వారి వారి స్వలాభం కోసం చేసుకున్నవే తప్పితే యూనివర్సిటీ లోని విద్యార్థులకు ఎలాంటి లాభం లేకపోను విద్యా వాతావరానన్ని చెడగొడుతున్నవి గత పది సంవత్సరాల్లో ప్రభుత్వాలు యూనివర్సిటీలపై చూపిన పిన తల్లి ప్రేమను ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగింపుగా అదే విధంగా కొనసాగిస్తుంది.విద్యార్థులు కోరుకునేవి రాజకీయ నిరుద్యోగుల సభలు కాదు నిరుద్యోగితను రూపుమార్చే ఉద్యోగ



నోటిఫికేషన్లు కావాలి కాబట్టి ఇలాంటి రాజకీయ పార్టీల సభలకు మరోసారి అనుమతులిచ్చేది లేదు,ఒకవేళ ఇది మళ్ళీ పునరావృతం అయితే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆగ్రహానికి అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

# డిబిఎఫ్ అధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం

**తెలంగాణా వీణా హైదరాబాద్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ ను అవమానపర్చిన కేంద్ర హెం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను తుకారాం గెట్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో దగ్దం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ నిండు పార్లమెంటు లో అంబేద్కర్ అంబేద్కర్ అని ఫ్యాషన్ గా మారిందని ,అంబేద్కర్ కు బదులు హిందు దేవుళ్ళను పలికితే ఏడు జన్మల పుణ్యమస్తదని అంబేద్కర్ ను అవమాన పర్చడం తగదన్నారు.అమిత్ షా వెంటనే రాజీనామా చెయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు.అంబేద్కరిజం,భారత రాజ్యాంగ బావలు విస్తృతంగా ప్రజలలో కి వెళ్ళడాన్ని మనువాదులు జీర్ణించుకొవడం లేదన్నారు..ఈ కార్యక్రమం డిబిఎఫ్ సిటి కన్వీనర్ ఉమక్క,నాయకులు ఉపెందర్, ఐశ్వర్య,భవాని, శోభ,స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డవ్ మినిస్ట్రీస్ పాస్టర్ అల్లూరి సతీష్, వారి సతీమణి అల్లూరి సతీష్ రాజుగారు విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ యుద్ధనౌక కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మెంబర్ వరంగల్ రవి,యం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, డి బి ఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, ఓయూ ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ వెంకట్ ముదిరాజ్, టి డీ ఎస్ ఎఫ్ అధ్యక్షులు విజయ్ నాయక్ ,విద్యార్థి నాయకులు ప్రణయ్, గడ్డం అశోక్, మంద రాజు మాదిగ, చరణ్ మోర్య , సతీష్ , రవీందర్, రవి , ఏసు తదితరులు రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .








# ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసుఏ-1గా కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 19 (తెలంగాణ వీణ):**

ఫార్ములా–ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో తదుపరి చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది.

# బాబాసాహెబ్ ని అవమానిస్తే సహించం.

## అంబేద్కర్ అంటే విప్లవం. - కాంపల్లి శ్రీనివాస్ హెచ్చరిక - సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి





**తెలంగాణ వీణ/తార్నాక:**

దేశ హోంశాఖ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సీతాఫల్మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేశారు. సందర్భంగా సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ దేశంలో ఉన్న మూల వాసులను మతం పేరుతో వేల సంవత్సరాలుగా దోపిడీకి గురిచేస్తూన్న ఈ మనువాదుల నుండి కాపాడడానికి ఏ నాడు ఏ దేవుడు కూడా మనకోసం రాలేదు, కానీ అదే వేల సంవత్సరాలుగా ఈ దోపిడీకి గురి అవుతు అన్యాయానీకి, అణచివేతకు, దోపిడీకి గురి అవుతున్న ఈ దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం అనే గొప్ప పుస్తకం ద్వారా వారికీ హక్కులు కల్పించి వేల సంవత్సరాలగా మనువాద బ్రాహ్మణియా మనువాదుల దోపిడీ నుండి ఈ ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపించిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్. అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక బాబాసాహెబ్ నుఅవమానిస్తే సహించబోమని కాంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోసిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, జోగు రాములు, రమేష్, శ్రీహరి, తోకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతను దెబ్బతీసేలా అమిత్ షా వాక్యాలను ఖండించిన టి ఎస్ ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**తెలంగాణ వీణ/ఓయూ:**

నిన్న పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ సార్ పైన చేసిన అనుచిత వాక్యాలు అమిత్ షా అపరిపక్వతకు నిదర్శనం. అమిత్ షా వాక్యాలు ఇదేశా సమగ్రతాను, సంఖ్యతాను దెబ్బతీసేలా ఉన్నాయి. దేశంలోని బహుజన కులాలు ఆరాధించే అంబేద్కర్ సార్ ని కించపరిచినట్టు మాట్లాడినందుకు కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షాను బర్తరాఫ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ జంపాల రాజేష్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ సార్ బహుజనులకు సామజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా అభివృద్ధి చెందాలని విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్స్ ఇచ్చిన మహోన్నతుడు అంబేద్కర్ సార్ అని తెలిపారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించకపోతే రాష్ట్రంలోని బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తామని టీ ఎస్ ఎఫ్ %఑% యూత్ కాంగ్రెస్ విభాగం తెలిపింది. అమిత్ షా భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటాడని డాక్టర్ జంపాల రాజేష్ తెలియజేశాడు. అమిత్ షాను బీజేపీ తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. అమిత్ షా వాక్యాలు ఖండిస్తూ టి ఎస్ ఎఫ్ %఑% యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ వేదికగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ జంపాల రాజేష్, %+%.వినోద్ రావు గారు, భూషణ్, బచ్చన్న, బాలు, సోమశేఖర్, అభిలాష్, లింగరాజు, వెంకట్. మొదలైన వారు పాల్గొన్నారు.






చర్లపల్లి నుంచి రాంపల్లి వెళ్లే దారిలో భారీ షెడ్లు


సత్యనారాయణ కాలనీ ప్రధాన రహదారి పక్కనే వెలుస్తున్న షెడ్లు

## నాగారంలో విచ్చల విడిగా వెలుస్తోన్న

# షెడ్ల నిర్మాణాలు...

## అక్రమ నిర్మాణాలకు అడ్డేది ?

### చోద్యం చూస్తోన్న అధికారులు...



**తెలంగాణవీణ, కీసర**

నాగారం మున్సిపల్ పరిధిలో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో అధికారులు విఫలమైతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచ్చల విడిగా నిబంధనలను ఉల్లంఘించి షెడ్ల నిర్మాణాలతో పాటు ఆదనపు అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఒక వైపు షెడ్ల నిర్మాణాలకు కూల్చినా... తిరిగి యథేచ్ఛగా షెడ్లు వెలుస్తునే ఉన్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులే అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండవుంటే అక్రమ నిర్మాణాలకు కొదవేలేదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవల్సిన మున్సిపల్ అధికారుల ఉదాసీన వైఖరీ వల్లే మున్సిపాలిటీలో జోరుగా షెడ్ల నిర్మాణాలు వెలుస్తున్నాయి. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి , సత్యనారాయణ కాలనీ ప్రధాన రహదారి లో కమర్షియల్ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. చర్లపల్లి నుంచి రాంపల్లి దారిలో, నాగారం రాంపల్లి ప్రధాన రహాదారికి ఇరువైపులా బారీ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రాంపల్లి అయ్యప్ప కాలనీ ప్రధాన రహాదారి పక్కనే వెలిసిన షెడ్డును అధికారులు తొలగించినా , తిరిగి షెడ్డు నిర్మాణపనులు పూర్తి చేసుకుంటున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని లోకేశ్వరీనగర్ కాలనీలో కమర్షియల్ షటర్లు, ఆదనపు అంతస్తుల నిర్మాణాలు వెలుస్తునే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తోన్న బారీ షెడ్లు, కమర్షియల్ షెటర్లు, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం.

## కాంగ్రెస్ నేతలు, దళిత సంఘాలు,

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

కాంగ్రెస్ మల్కాజ్గిరి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను గురువారం నేరేడ్మెట్ చౌరస్తాలో దహనం చేశారు. డౌన్ డౌన్ అమిత్ షా అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్ ,సానాది శంకర్ ,సాయికుమార్, సత్యనారాయణ ,అశోక్ రెడ్డి, కన్నె మల్లనాగరాజు, సంపత్ గౌడ్, ప్రవీణ్, వినోద్ యాదవ్, వెంకటేశ్వరరావు, కుమార్, ఇంద్ర ప్రియదర్శిని, శారద, ప్రభ తదితరులు పాల్గొన్నారు.,



# ఆనంద్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

## మల్కాజ్గిరి దళిత నాయకులు

## వివిధ సంఘాలు

**తెలంగాణ వీణ మల్కాజ్గిరి**

పార్లమెంట్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పొగడడం ఫ్యాషన్ అయిపోయింద ని అంబేద్కర్ పేరు బదులు హిందూ దేవుళ్లను స్మరిస్తే స్వర్గానికి పోతారని రాజ్యసభలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని హేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ గురువారం మల్కాజిగిరి లోని ఆనంద్ చౌరస్తాలో వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా దిష్టిబొమ్మ ను దహనం చేశారు .ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసివేయాలని కులాల మధ్య రిజర్వేషన్ చిచ్చు పెట్టాలని ఈ మనువాద బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రావుల అంజయ్య. గంగాధరి కృష్ణ. పి.ఎస్ శ్రీనివాస్. ఈ గణేష్. ఉపేందర్. నీలం సతీష్. లక్ష్మీ ఆనంద్. కవిత. బైరు అనిల్. ఎం సురేష్. చరణ్ గిరి. గోపీనాథ్. నరేష్. మేకల నర్సింగ్ రావు. మల్లేష్. నర్సింగ్ రావు. బాల్రాజ్. భరత్ కుమార్. వెంకటేష్. జై శివకుమార్. ఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.,



# ఓయూ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూ లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 25 క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు ఓయూ యుద్ధనౌక కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మెంబర్ డాక్టర్ వరంగల్ రవి మరియు తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ ఫౌండర్ వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టవ్ మినిస్ట్రీస్ పాస్టర్ అల్లూరి సతీష్ పాస్టర్ అల్లూరి ఇందిరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జాయ్ టు ది వరల్డ్" పేరుతో పది సంవత్సరం సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహిస్తున్నాము ఈ సంవత్సరం ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ యుద్ధనౌక కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మెంబర్ వరంగల్ రవి,యం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, డి బి ఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, ఓయూ ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ వెంకట్ ముదిరాజ్, టి డీ ఎస్ ఎఫ్ అధ్యక్షులు విజయ్ నాయక్ ,విద్యార్థి నాయకులు ప్రణయ్, గడ్డం అశోక్, మంద రాజు మాదిగ, చరణ్ మోర్య , సతీష్ , రవీందర్, రవి , ఏసు తదితరులు రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .











